# కోలాహాలంగా విఘ్నేశ్వర విగ్రహాల నిమజ్జనం.

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 28 :**

మండల పరిధిలో గత రెండు రోజులుగా భక్తుల పూజలందుకున్న వినాయక విగ్రహాలను గురువారం పలు గ్రామాలలో నీ భక్తులు స్వామివారి విగ్రహాలను నిమజ్జనం గావించారు. మధ్యాహ్నం నుంచి విగ్రహాలను ప్రత్యేక వాహనాలపై ప్రతిష్టించి మేళ తాళాలతో డిజె సౌండ్లతో,టపాసులు పేలుస్తూ కర్రసాము చేస్తూ స్వామివార్లను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం దగ్గరలోనున్న వెల్లటూరు ఛానల్ లో స్వామివార్ల ప్రతిమలను నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం యూత్ పద్మశాలి సంఘం,రజక సంఘం,కాపు సంఘం, తదితర యువకులు పాల్గొన్నారు.




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## రైతులకు యూరియాను రైతు సేవా కేంద్రాల ద్వారానే అందించండి

### – చిగురుపాటి కుమారస్వామి.

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 28.**



ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు అందవలసిన యూరియా పక్కదారి పట్టి బ్లాక్ మార్కెట్ చేస్తున్న వ్యాపారులను కట్టడి చేసి, ఈరోజు నుంచి మార్క్ ఫెడ్, కోఆపరేటివ్ సొసైటీలు, డీసీఎంఎస్‌లు మరియు రైతు సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియాను అందించవలసిందిగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి వ్యవసాయ శాఖ కమిషనర్ – డైరెక్టర్ ఢిల్లీ రావును తమ కార్యాలయంలో కలిసి వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయనకి వినతి పత్రం అందించారు. కుమార్ స్వామి మాట్లాడుతూ "ప్రస్తుతం ఎరువులను ప్రైవేట్ డీలర్లకు ఇవ్వడం వలన కొంతమంది వ్యాపారులు నిల్వచేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారనీ, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అందుకే కేంద్రం కేటాయించే యూరియా సహా అన్ని ఎరువులు పిఏసిఎస్ సొసైటీలు, డీసీఎంఎస్‌లు మరియు రైతు సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు పంపిణీ చేయాలని కమిషనర్ ను విజ్ఞప్తి చేసారు. రైతు సంక్షేమం కోసం ఈ నిర్ణయం అత్యవసరమని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.పాండురంగ విఠల్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇన్చార్జ్ వై.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ న్యూస్‌లు అంతమయ్యే రోజు కోసం ఎదురు చూస్తున్నాం

### రాచకొండ లక్ష్మయ్య

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.28.**



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి రాజధాని అమరావతి మీద కక్ష ఉంది. అందుకని వీలు దొరికినప్పుడల్లా అమరావతి మీద అంత విషం కక్కడం జగన్మోహన్ రెడ్డి కి మామూలే. ఇది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. అయితే అది మరీ శృతి మించి. ఇదిగో ఇలా కులాల మధ్య చిచ్చు పెట్టే స్థాయికి వెళ్ళింది. ఇక్కడ చూపిస్తున్న వీడియో లోని ఘటన తమిళనాడులో జరిగింది. దానికి తమిళంలో కాప్షన్, కామెంటరీ అన్నీ ఉన్నాయి. ఆ వీడియోని తెచ్చి ఇది అమరావతిలో జరిగింది అంటూ ప్రజలకి చూపించి కులాలను రెచ్చగొడుతు న్నాడు ఒక వైసీపీ ఉన్మాది. మొన్నటికి మొన్న సాక్షి మీడియాలో అమరావతి మహిళల గురించి ఘోరమైన వ్యాఖ్యలు చేసారు ఇద్దరు మురికి వ్యాఖ్యాతలు. నిన్నటి వరకు అమరావతి మునిగిపోయింది అంటూ మరో ఫేక్ న్యూస్. ఈరోజు ఏకంగా దళితులను రెచ్చగొట్టే విధంగా. మరొక సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా ఈ వీడియోని చేయించాడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ వీడియో పెట్టి కులాల మధ్య కలహాలను రాజేసే కుట్ర చేసిన వ్యక్తికి చట్టబద్ధమైన శిక్ష ఎలాగూ తప్పదు. మరి ఈ విష ప్రచారాలను చేయిస్తున్న జగన్మోహన్ రెడ్డి మాటేంటి? దళితులపైనా, రాజధాని అమరావతి పైనా జగన్మోహన్ రెడ్డి కక్ష తీరదా? ఈ విష ప్రచారాలకు అంతే లేదా? వీటిని తీవ్రంగా ఖండిస్తున్నాను జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

## పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి

### రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 28:**

పల్నాడు జిల్లాకు 'గుర్రం జాషువా' పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నరసరావుపేటలోని గుర్రం జాషువా విగ్రహం వద్ద పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 30వ తేదీన నరసరావుపేట జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న విజయ రెసిడెన్సీ కాన్ఫరెన్స్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం మరియు సంతకాల సేకరణ కార్యక్రమం జరగనుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ తెలిపారు. గుర్రం జాషువా సాధన సమితి నాయకులు ఏనుగుర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా వాసులందరూ ఈ ఉద్యమాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల సతీష్ మాదిగ, మాజీ ఎస్సీ విజిలెన్స్ మానిటరీ కమిటీ పల్నాడు జిల్లా సభ్యులు పి.మరియదాసు,గుర్రం జాషువా జిల్లా సాధన సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా వినయకచవితి వేడుకలు







**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 28**

మండలంలో వినాయక చవితి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి గ్రామాలలో ఉత్సాహంగా వినాయకుని విగ్రహాలు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు చిన్న చిన్న మండపాలు నుండి పెద్ద మండపాలను ఆయా కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు గణనాధుని విగ్రహాలను కళాత్మకంగా అలంకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కారంపూడి లోని అంకాలమ్మ గుడి ఆవరణంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దాచేపల్లి రోడ్డు లోని కష్టాలగడ్డ లో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ వారు గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. టూటౌన్ సెంటర్ లో గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కాలనీలో గణేష్ గుడ్డి వద్ద కాలనీ వాసులు గణేష్ ఉత్సవాలు జరిగాయి. తదితర గ్రామాలలో గణేష్ ఉత్సవాలు ప్రారంభమాయయిా గణనాథున్ని పత్రితో అలంకరించి పూజలు చేశారు పలువురు దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు ప్రత్యేక శంక నాదాలు మంగళ వాయిద్యాలు భజన బృందాలతో గణేష్ మండపాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి గణేష్ మహారాజుని భక్తులు దర్శించుకుని. మండపాల వద్ద పోలీసులు శాంతి భద్రతల కోసం నిఘా ఏర్పాటు చేశారు విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు వినాయక చవితి పర్వదినం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయా కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు మండపల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు మండలంలో వినాయకచవితి పండుగ అత్యంత వైభవంగా భక్తి శ్రార్ధలతో జరిగింది.

## కారంపూడి నుండి అక్రమంగా తరలిపోయిన ఎరువులు

### వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం

### బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద పట్టుబడిన ఎరువుల వాహనాలు





**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 28**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామని చెప్తూ ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మకాలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచనలు ఇచ్చినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు రూ 266 రూపాయలకు కేటాయించిన యూరియా బస్తా సుమారు రూ 400 నుంచి 500 వరకు ఎరువుల షాప్ ల వ్యాపారులు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవ్వడంతో రైతులు తమ పంటలపై దృష్టి పెట్టారు పత్తి పంట సాగు చేసుకుంటూనే ఇటీవల సాగర్ కుడికాలువకు నీరు రావడంతో ఆయకట్లో ఉన్న రైతులు సుమారు 100 హెక్టార్లలో వరి పంటను నారుమల్లు ద్వారా నాట్లు వేసుకుంటున్నారు 2000 హెక్టారుల్లో మిర్చి పంట కూడా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నర్సరీల నుండి మిర్చి నారు తీసుకొని వెళ్లి నాటుకుంటున్నారు అయితే మండలంలో ఇప్పటివరకు పొలం పనులపై దృష్టి పెట్టిన రైతులు పొలాల పుష్టికి ఎరువులు తీసుకెళ్లేందుకు ఎరువుల షాపులపై దృష్టి పెట్టారు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువుల అమ్మకాలు జరపాలన నిర్ణయాలను వ్యాపారస్తులు తుంగలో తొక్కారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా నామమాత్రపు తనిఖీ నిర్వహించి మమ అనిపిస్తున్నారు బుధవారం రాత్రి కారం పూడి లోని ఎరువుల షాపులోని యూరియాను తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తుండగా బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు వాహనం ఎక్కడి నుండి వస్తున్నది అన్నదానిపై ఆరా తీశారు దీనికి సంబంధించి కారం పూడిలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి సాంబశివరావుకు ఫోన్లో సంప్రదించారు తమకు ఎలాంటి ఎరువుల నిల్వలు ప్రభుత్వం నుండి రాలేదని ప్రస్తుతం ఇప్పుడే గోడౌన్ ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం అందించే ధరలకు అందజేస్తామని అన్నారు కారంపూడిలో రైతులను పొట్ట కొట్టి ఎరువుల వ్యాపారి లక్షల రూపాయలు ఆదాయం పెంచుకుంటున్నాడనేది అక్షర సత్యం నీరజాలక్ష్మీ వెంకట సత్యనారాయణ కమర్షియల్ కార్పొరేషన్ అనే ఎరువుల షాపులో విజిలెన్స్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రికార్డును పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది ఇటీవల మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు రైతులకు యూరియా కొరత ఉందా అని వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావును అడగగా ఆయన సమాధానం ఇస్తూ యూరియా అధిక ధరలు అమ్మకాలు జరగడంలేదని గిడ్డంగులలో కూడా నిలవలు లేవని సమాధానం ఇచ్చారు అయితే తెలంగాణ రాష్ట్రానికి తరలి వెళ్ళిపోతున్న యూరియా కట్టలు ఎక్కడినుండి వచ్చాయని రైతులు ప్రశ్నిస్తున్నారు ఎమ్మెల్యేకు కూడా అధికారి తప్పుడు సమాచారం ఇచ్చిన వ్యవసాయ శాఖ అధికారిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాలి.

## వేద భూమిలో సప్త ఋషుల ప్రముఖ పాత్ర

### -ఘనంగా ఋషి పంచమి వేడుకలు.



**భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 28**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమంలో ఋషి పంచమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లె అరుణ కుమారి మాట్లాడుతూ మన వేద భూమిలో యజ్ఞ యాగాది కర్మకాండలు విధులుగా నిర్వహిస్తాం ఆ విధంగా మహాముని లోకములోని న్యాయపరంగా నడవడం కోసం దేవ గురు బృహస్పతి సప్తఋషులను ఏర్పాటు చేశారు. వశిష్ట, విశ్వామిత్ర, జమదగ్ని, భరద్వాజ,గౌతముడు,అత్రి మహర్షి,కాస్యపు రుషులు తమ విధులను సక్రమంగా నిర్వహించారు. యజ్ఞం చేయడం ద్వారా వాతావరణంలోని ఏర్పడిన ధ్వని కాలుష్యము వాయు కాలుష్యము సమతుల్యమై శుభ్రపడుతుందని తెలియజేశారు ఏడుగురు సభ్యుల సప్తఋషులుగా భావించి వారిని గౌరవించి సప్తఋషుల విశేషాలను చెప్పి వారిని సత్కరించి వారిచే కర్పూర యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి అప్పారావు చుండూరు రామ్మోహన్రావు నోరి కోదండరాం,యలవర్తి రాంబాబు,భోజన పల్లి వరప్రసాద్,దుంప ప్రసాదరావు,పొన్నం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రుషులు తమ విధులను సక్రమంగా నిర్వహించారు. ఏడుగురు సభ్యులను సప్తఋషులుగా భావించి వారిని గౌరవించి సప్తఋషుల విశేషాలను చెప్పి వారిని సత్కరించి వారిచే కర్పూర యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంజనం హేమ శంకరరావు, పొన్నపల్లి సత్యనారాయణ, పడమట వెంకటేశ్వరరావు, బండి వెంకటరావు, పాపారావు,బొలిశెట్టి సునీల్ కుమార్, మాటూరు ఉమా శంకర్,సాధన మండలి కమిటీ సభ్యులైన మాటూరు గృహలక్ష్మి,కోట యశోదా దేవి, పులికొండ దేవసేన ఆండాల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మునిసిపల్ అధికారుల తీరు, నిర్లక్ష్యంపై మండిపడ్డ -ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.28.**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం జరిగిన గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొని ప్రజాసమస్యల పై గళమెత్తారు. అధికారులు, ప్రజా సమస్యల పై నిర్లక్ష్యం ప్రదర్శించడం ప్రజలను మోసం చేయడమేనని గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా అనేక ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకొని వచ్చారు.

**కుక్కల బెడద -ప్రజల ప్రాణాలకు హామీ లేకుండా పోతున్నాయి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, చిన్న పిల్లలు వీధి కుక్కల దాడికి బలై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నా అధికారులు నిద్రలేచే పరిస్థితి లేదని ఆమె మండిపడ్డారు. "జంతు ప్రేమికులతో సొసైటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, అది ఎందుకు ముందుకు కదల్లేదో అధికారులు చెప్పాలి" అని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

**అక్రమ కాంట్రాక్టర్ల మాఫియా.**

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పనుల్లో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని, అర్హత లేని కాంట్రాక్టర్లు పెద్ద కాంట్రాక్టర్ల ముసుగులో అన్ని పనులు దక్కించుకుంటున్నారని, ప్రజల పన్నుల డబ్బుతో జరుగుతున్న అభివృద్ధి పనులు నిజమైన అర్హుల చేతికి వెళ్లకపోవడం విచారకరం. ప్రజలకు నాణ్యమైన పనులు అందకపోవడమే కాకుండా, బోగస్ కాంట్రాక్టర్ల కారణంగా నగర అభివృద్ధి దెబ్బతింటోంన్నారు.



**అక్రమ ఎల్ఈడి హోర్డింగులు ప్రమాదాలకు అడ్డాలు**

**ఏకపక్ష హోర్డింగుల అనుమతులపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం**

గత సమావేశంలో అక్రమ హోర్డింగులపై నేను ప్రశ్నించగా 60 మంది హోర్డింగ్ నిర్వాహకులు ఉన్నారని అధికారులే చెప్పారనీ, కానీ ఇప్పుడు ఎలాంటి పారదర్శకత లేకుండా చైతన్య డిజిటల్ మీడియాకు ఏకపక్షంగా హోర్డింగుల హక్కులు కేటాయించామని బయటపెట్టారు" అని ఎమ్మెల్యే మండిపడ్డారు. అదే విధంగా ఎక్కడా కూడా కెమెరాలు లేకపోయినా అనుమతులు ఇచ్చిన తీరు అర్థం కాని విషయమని గళ్ళా మాధవి ప్రశ్నించారు."ప్రజా భద్రతను పక్కన పెట్టి, ఏ ఆధారంపై ఈ అనుమతులు ఇచ్చారు? ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఈ ఎల్ఈడి హోర్డింగులను వెంటనే తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.

**పేదలపై ఆక్రమణల పేరుతో దాడులు ఆపాలి**

గుంటూరు నగరంలో ఆక్రమణ తొలగింపులు పేరుతో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు దీని వలన రోజువారి కూలి పనులు చేసుకుని బతికే పేదలు చితికి పోతున్నారు కాబట్టి పేదల కోసం నిబంధనలు సడలించి, వారికి మరో చోటా ఏర్పాటు చేసుకొని అవకాశం ఇవ్వలన్నారు.


**వీధి దీపాలు లేక చీకటిలో ప్రజలు – అసాంఘిక శక్తులకి అడ్డా**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో పలు డివిజ న్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పదేపదే కోరిన కూడా ఎక్కడా కూడా ఏర్పాటుచేసిన పాపాన పో లేదు దీనివలన మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అదేవిధంగా శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. అధికారులు మన సంతృప్తి పరచాలని ప్రజలకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు

**డీసిల్టేషన్ పనులు – తూతూ మంత్రం**

కాలువలలో డీసిల్టేషన్ పనులు సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు ఇళ్ల ముందు మురికి నీటితో ఇబ్బందులు పడుతున్నారని గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. "డీసిల్టేషన్ జరుగుతోందని చెబుతున్నారు, కానీ మాకు సమాచారం ఇవ్వడం లేదు. ప్రధాన కాలువల్లో తూతూ మంత్రం పనులు చేసి తప్పించుకుంటున్నారు" అంటూ ఆమె మండిపడ్డారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన రావెళ్ల కృష్ణ







**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 28**

24వ వర్ధంతి సభలో వక్తల నివాళులు సేవాసమితి ద్వారా దుస్తులు పంపిణీ, నగదు సహాయం చల్లపల్లి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రావెళ్ల కృష్ణ అని పలువురు వక్తలు కొనియాడారు. చల్లపల్లి మండల టీడీపీ నేత రావెళ్ల కృష్ణ 24వ వర్ధంతిని రావెళ్ల కృ ష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. మంగళాపురం గ్రామంలోని కృష్ణ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన అనంతరం ర్యాలీగా మేకావారిపాలెంలోని ఆర్కే కన్వెన్షన్ కు చేరుకున్నారు. కన్వెన్షన్ హాలులో రావెళ్ల కృష్ణ సంస్మరణ సభను నిర్వహించారు. టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, యువనేత మండలి వెంకట్రామ్ లు మాట్లాడుతూ, మరణించి 24 సంవత్సరాలు అయినా రావెళ్ల కృష్ణ పేదప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచి ఉన్నారని తెలిపారు. మంగళాపురం గ్రామ అభివృద్ధికీ, పేదప్రజల కోసం రావెళ్ల కృష్ణ చేసిన కృషిని సభలో వక్తలు గుర్తుచేశారు. రావెళ్ల కృష్ణ ఆశయాలను కొనసాగిస్తూ కుమారులు రావెళ్ల ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ లు పార్టీకి వెన్నుదన్నుగా నిలవటమే కాకుండా పేదలకు సాయమందించటం స్ఫూర్తిదాయకమన్నారు. సేవాసమితి ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను వెంకట్రామ్ అభినందించారు. తొలుత నేతలు రావెళ్ల కృష్ణ సిలికాన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**సేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

రావెళ్ల కృష్ణ వర్ధంతి సందర్భంగా కుమారులు రావెళ్ల ఉదయకుమార్, ప్రవీణ్ కుమార్ ల దాతృత్వంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లపల్లి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు 30 మందికి దుస్తులను పంపిణీ చేశారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థినీ విద్యార్థులకు, టీడీపీ కార్యకర్తకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.10వేలు మొత్తంగా రూ.38 వేల ఆర్థికసహాయం చేశారు. ఏఎంసీ, డీసీ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లను అతిధుల చేతులమీదుగా సన్మానించారు. సేవాసమితి కార్యదర్శి రావెళ్ల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రావెళ్ల కృష్ణ సతీమణి రావెళ్ల సుజాత, డీసీ చైర్మన్లు నిడమానూరి దిలీప్ కుమార్, అయినపూడి భానుప్రకాష్, మాజీ చైర్మన్ నూకల లక్ష్మయ్య, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, వీరమాచినేని భవానీప్రసాద్, ముమ్మనేని నాని, తాతినేని చినపూర్ణ, రావి నాగేశ్వరరావులు ప్రసంగించగా, సొసైటీ చైర్ పర్సన్లు గుత్తికొండ వంశీకృష్ణ, మల్లుపెద్ది దుర్గామహేష్, పరుచూరి వెంకటేశ్వరరావు, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎస్ఐ పి.సు బ్రహ్మణ్యం, పరుచూరి కమలాకరరావు, చంద్ర వెంకటేశ్వరరావు, మోర్ల శివ, వాసిరెడ్డి రాకేష్ లతోపాటు చల్లపల్లి మండలంలోని టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశైల గాయత్రి పీఠం పీఠాధిపతులుగా చల్లా రామారావు



**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 28**

శ్రీశైల గాయత్రీ పీఠం పీఠాధిపతులుగా వేటపాలెం మండలం రావూరిపేటకు చెందిన జ్యోతిర్విద్వాన్, దేవాంగ పురోహిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, దేవాంగ పురాణం గ్రంధకర్త, విశ్రాంత ఉపాధ్యాయులు చల్లా రామారావు ఎంపికయ్యారు. దేవాంగ కుల ద్వితీయ గురు పీఠం శ్రీశైలం గాయత్రి పీఠం అని, పీఠం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 26న చీరాల పూర్తి చేసినట్లు పీఠం ప్రధాన కార్యదర్శి అంబాబత్తుల అండకొండ రాముడు గురువారం పత్రికాముఖంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాంగ కులానికి (దేవ బ్రాహ్మణ సమాజం) ఐదు గురు గాయత్రి పీఠాలు కలవని, అందులో మొదటిది కాశి కేత్రంలో, ద్వితీయం శ్రీశైల గాయత్రి పీఠం, తృతీయ హేమకుటంచ, చతుర్దేవ శోనచలం, పంచవం శంభుశైలంచ పీఠాలు కలవని, ఈ ఐదు దేవాంగ గురువులవి కావున ద్వితీయం శ్రీశైల గాయత్రి పీఠం పునః నిర్వహణలో భాగంగా చట్టపరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, ఆంధ్రప్రదేశ్ దేవ బ్రాహ్మణ పండిత అర్చక పురోహిత పరిషత్ కార్యవర్గ సమావేశంలో దేవాంగ సమాజానికి గుర్తింపు, మేలు చేయాలనే తలంపుతో తీర్మానం చేసి వైదిక శాస్త్రీయ పద్ధతిలో చల్లా రామారావుని ఎన్నిక చేయడం జరిగిందని, ఉత్తరాధికారిగా కారుపర్తి తేజేశ్వర కోట వెంకటేశ్వరరావుని గాయత్రి పీఠం పీఠాధిపతులు చల్లా రామారావు ప్రకటించడం జరిగిందని శ్రీశైల గాయత్రి పీఠం ప్రధాన కార్యదర్శి అంబాబత్తుల అండకొండరాముడు తెలియజేసి తదుపరి కార్యచరణ అనగా పట్టాభిషేకం మొదలు విషయాలు అతి త్వరలో తెలియజేస్తామని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఈ పీఠాన్ని రావూరిపేటలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత పీఠాన్ని శ్రైశైలంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం పీఠం సభ్యులు చల్లా లక్ష్మణరావు, పన్నెం బాలశంకరరావు, సజ్జా విశ్వనాథ్, సజ్జా వీరరఘువులు తదితరులు అభినందించారు.

## పేట మండలం లింగంగుంట్ల వద్ద రోడ్డు ప్రమాదం ఒక మృతి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 28:**

చిలకలూరిపేట నుంచి నరసరావుపేట వైపు భాస్కర్ తన బైక్‌పై వెళ్తున్నారు. లింగంగుంట్ల వద్ద ఆయన బైక్‌ను మరొక వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో మరో బైకు కూడా చిక్కుకోవడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికుల సమాచారంతో పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భాస్కర్‌ను హుటాహుటిన నరసరావుపేట ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆయన మరణించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరొక వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఆసుపత్రికి తరలించారు.

## పసుమర్రు గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ ద్వారా హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 28:**

మండలంలోని పసుమర్రు గ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆదేశాలు మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ (దిశ ) పర్యవేక్షణలో ఈ రోజు (28/8/25) పసుమర్రు గ్రామం నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజక్ట్ ఇంటెన్సీఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ 2025 ద్వార ఎయిడ్స్ పై కరపత్రాలు మరియు పోస్టర్స్ ద్వారా డోర్ టు డోర్ క్యాంపెయిన్ద్వార గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా గా ఉండాలి అని హెచ్ఐవి ఎయిడ్స్ అంటే ఏమిటి ఎన్ని విధాలుగా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కలిగించారు .ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్స్ ఎ యన్ యం స్ సచివాలయం సిబ్బంది మరియు లింక్ వర్కర్స్ యం మెర్సీ ఫ్లారెన్స్ నాగులాభి పాల్గొని నిర్వహించారు.




# అమరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడతాం

### - సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్ బాబురావు

### - చీరాల గడియారం సెంటర్లో ప్రతిజ్ఞ చేసిన వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు

### - అధాని కంపెనీల లాభాల కోసం ప్రభుత్వాలు ఊడిగం



**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 28**

బషీర్ బాగ్ కాల్పులో అశువులు బాసిన విద్యుత్ అమర వీరులు స్ఫూర్తితో నేడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు వామపక్షాలు, ప్రజాసంఘాలు పూనుకున్నాయని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి నలతోటి బాబురావు అన్నారు.2000 సంవత్సరం ఆగస్టు 28 న హైదరాబాద్ బషీరాబాద్ లో జరిగిన విద్యుత్ వ్యతిరేక ఉద్యమంపై చంద్రబాబు ప్రభుత్వం పోలీస్ కాల్పుల ధమనకాండలో విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ,బాలస్వామి అనే ముగ్గురు కార్యకర్తలు అశువులు బాసి నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిందని సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యుత్ అమరవీరుల సంస్మరణ ప్రతిజ్ఞ దినం కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ గురువారం స్థానిక గడియస్తంభం సెంటర్లో వామపక్ష,ప్రజాసంఘాల నాయకులు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. పేద ప్రజల ను దోపిడికి గురి చేసే ప్రభుత్వ విధానాలను అందరు కలసి ఐక్యమంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు పంపిణీ, నిర్వహణ వ్యవస్థలను ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రం, ఆంధ్రరాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రపంచ బ్యాంకు ఆదేశిత సంస్కరణలనే అమలు చేస్తున్నారని, దీనిలో భాగంగానే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు విద్యుత్తు రంగాన్ని మొత్తం అదానీ వంటి కార్పొరేట్లకు కట్టబెడుతు ఊడిగం చేస్తున్నాయని ఫలితంగా ప్రజలపై పెను భారాలు పడుతున్నాయిని ఆరోపించారు.ప్రజా పోరాటం ద్వారా ఈ సంస్కరణలకు పాతర వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.తమకు అధికారమిస్తే స్మార్ట్ మీటర్లు చార్జీలు అదనపు చార్జీలు సర్దుబాటు చార్జీలు రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన రాష్ట్ర టిడిపి,జనసేన,బిజెపి కూటమి అవే స్మార్ట్ మీటర్లు,అవే చార్జీల భారం ప్రజలపై వేయడం రాష్ట్ర ప్రజలను మోసగించడమే అన్నారు. బషీరాబాద్ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో, ఉధృత ప్రజా పోరాటం ద్వారా స్మార్ట్ మీటర్లను, విద్యుత్ భారాలను, సంస్కరణలను రద్దు చేయించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసిపి టిడిపి జనసేన బిజెపి ఎవరు అధికారం లో ఉన్నా కార్పొరేట్లకు సంపద పోగు చేయడం, సామాన్య మధ్యతరగతి ప్రజలపై పెను భారాలు వేసే విధానాలనే అమలు చేస్తున్నారని, వీటిని రద్దు చేయించేందుకు గతం వలే నేడు కూడా వామపక్ష పార్టీలు ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్నాయన్నారు.కావున ప్రజలు వామపక్ష పార్టీలకు అండగా నిలవాలని విద్యుత్ రంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ దోపిడీకి వదిలేయకుండా అవసరమైతే ప్రజలు అందరూ మరో బషీరాబాగ్ పోరాటానికి సిద్ధంగా ఉండి పోరాటాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం వసంతరావు,డి నారపరెడ్డి,ఎల్ జయరాజు, ఐ వి ప్రసాద్,బి సుబ్బారావు,ఇమ్మనియేలు, సిపిఐ నాయకులు బత్తుల సామేలు,పైడియ్య, ప్రజా సంఘాల నాయకులు మాచర్ల మోహన్ రావు, చుండూరి వాసు, బలహీన వర్గాల సమైక్య నాయకులు గోసాల ఆశీర్వాదం, తాటిబోయిన లక్ష్మీప్రసాద్,శీలం వెంకటేశ్వర్లు,ఎన్ మోహన్ కుమార్ ధర్మ పలువురు పాల్గొన్నారు.

## దేవాలయం కంటే ఎక్కువగా గ్రామీణ వైద్యుడు ఇల్లు ప్రజలకు గుర్తుంటుంది

### డాక్టర్ కొండిశెట్టి సురేష్ బాబు




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 28**

రాజకీయ నాయకులు పార్టీ పెద్దలు ఎన్నికల సమయంలో గ్రామీణ వైద్యుడు ఇంటికి వచ్చి ఆతిథ్యం తీసుకొని మరి సహాయ సహకారాలు అందివ్వమని వేడుకుంటారు కల్లబొల్లి మాటలతో చేతకాని హామీలతో హామీల వర్షం కురిపిస్తారు నమ్మిస్తారు నిత్యం ప్రజా సేవలో ఉన్న గ్రామీణ వైద్యుడు కాపటం తెలియని గ్రామీణ వైద్యుడు వారి మాయమాటలకు నమ్మి వారి ఇచ్చిన హామీ నమ్మి సాహసకర్ల అందిస్తారు గ్రామీణ వైద్యుడి మాట నమ్మి ప్రజలు కూడా గ్రామీణ వైద్యుడు ఉన్న రాజకీయ పార్టీ వైపే మొగ్గు చూపుతారు ప్రాణం పోసే ప్రధమ చికిత్స చేసి కాపాడే ప్రాణదాత అంటే వారికి ఎనలేని నమ్మకం గ్రామీణ వైద్యుడికి ఆ గౌరవం నమ్మకం ప్రజలకు ఉంటుంది గెలిచిన తర్వాత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం గ్రామీణ వైద్యుడికి అపాయింట్మెంట్ కూడా ఇవ్వని రాజకీయ నాయకుల అధికార బలం ముందు గ్రామీణ వైద్యుడు కూడా మౌనం వహించవలసి ఉంటుంది నమ్మటం మోస పోవటం గ్రామీణ వైద్యుల నేటి పరిస్థితి అని జాతీయ ఆర్ఎంపీ పీ ఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు ఒక ప్రకటన లో తెలియ చేశారు.

## గార్డ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 28:**

చిలకలూరిపేట : జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాఖా గ్రంథాలయంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా, సంస్కృతి, సాహిత్యంపై క్విజ్ పోటీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు బొప్పుడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు జీవిత విశేషాలు వివరించారు. క్విజ్ మాస్టరుగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. దార్ల బుజ్జిబాబు వ్యవహరించారు. మొదటి బహుమతి ఏ.యం.జి. హైస్కూల్ విద్యార్థులు, రెండో బహుమతి మోడరన్ స్టెల్లార్ విద్యార్థులు, మూడో బహుమతి చైతన్య లిటిల్స్ విద్యార్థులు, కాన్సోలేషన్ బహుమతిని ఆర్వియన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. పాల్గొన్న విద్యార్థులందరికీ జన విజ్ఞాన వేదిక ప్రచురించిన ‘పాటలంటే మా కిష్టం’ పుస్తకాలను ప్రోత్సాహక బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీ విమర్శకులు డా.పి వి సుబ్బారావు, డా.చుక్క విన్సెంట్ పాల్, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టి బాబు, వడ్లాన సతీష్ చంద్ర, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు, బెజ్జం రవి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా పుట్టినరోజు వేడుకలు - జిల్లా పరిషత్ కార్యాలయం సిబ్బంది





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.28**


అధికారుల ఆధ్వర్యం లో జెడ్పీ ఏసి కాన్ఫరెన్స్ హల్ నందు నిర్వహించడం జరిగింది. జెడ్పీ సీఈవో జ్యోతి బసు డిప్యూటీ సీఈఓ శ్రీ కృష్ణ , నెకరికలు, కర్లపాలెం, బొల్లాపల్లి, చెరుకుపల్లి, నూజెండ్ల జెడ్పీటీసీ సభ్యులు,జిల్లా అధికారులు, మరియు గుంటూరు రూరల్, తెనాలి, మంగళగిరి, తుళ్ళూరు, తాడికొండ, మాచెర్ల , రొంపిచర్ల, ఎం పి డి ఓ. అధికారులు, జెడ్పీ కార్యాలయ పరిపాలన అధికారులు మరియు సిబ్బంది అందరూ చైర్మన్ క్రిస్టినా కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. జ 9.300 గం.లకు గుంటూరు, బ్రోడిపేట 7/1 నందు గల నిర్మల్ హృదయ్ వృద్ధాశ్రమం లో కేకే కటింగ్ చేసి,అనంతరం అక్కడ వృద్ధులను పలకరించి,వారికి పండ్లు మరియు బట్టలను బహూకరించారు. జిల్లా పరిషత్ ఏ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నారు, సభా అధ్యక్షులుగా జెడ్పీ డిప్యూటీ సీఈవో మరియు ఏ ఓ పాల్ గారు జెడ్ పి. మినిస్టీరియల్ అసోసియేషన్ స్టేట్ లీడర్ కూచిపూడి మోహన్ , జిల్లా ఇంచార్జి పూర్ణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ ఇంత ప్రేమ చూస్తున్న జెడ్పీ కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుతూ,ప్రతి సంవత్సరం లానే ఈ సంవత్చరం కూడా ప్రజలందరికీ సేవ చేస్తాను అని తెలియజేశారు, అనంతరం బర్త్డే కేక్. కట్ చేశారు. అరుణ సన్మాన పత్రం రాసి చదివి బహూకరించారు, అందరూ జెడ్పీటీసీ సభ్యులు మరియు ఎంపిడివోలు, జెడ్పీ ఉద్యోగులు పుష్పగుచ్చాలుతో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ ఆస్తుల పరిరక్షణ లో భాగంగా జిల్లా పరిషత్ కాంపౌండ్ నందు మరమత్తులు చేసిన పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ ను చైర్మన్ చేతుల మీదగా సీఈఓ, డిప్యూటీ సీఈఓ అధ్యక్షతన ప్రారంభించారు.

# దుష్ప్రచారం చేయకుంటే జగన్.. వైసీపీనేతలకు నిద్రపట్టదు, తిన్నది అరగదు : ప్రత్తిపాటి

### పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిపనులు పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

### వర్షాలతో పనులకు ఆటంకం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం.

### 29 మంది లబ్ధిదారులకు రూ.21లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీమంత్రి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 28:**

చిలకలూరిపేట: సంక్షేమపథకాల అమల్లో కూటమిప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ప్రజల సంతోషం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికష్టాలున్నా ఇచ్చినమాటకు కట్టుబడి సూపర్-6 పథకాలను పక్కాగా అమలుచేశారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. గురువారం 29 మంది లబ్ధిదారులకు రూ.21 లక్షల విలువైన చెక్కుల్ని ఆయన స్వయంగా అందచేశారు.

**ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై దుష్ప్రచారం చేయకుంటే వారికి నిద్రపట్టదు..తిన్నది అరగదు**

పరిపాలన మసుగులో జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్నిఅయినకాడికి దోచేసి ఖజానా ఖాళీ చేశాడని ప్రత్తిపాట చెప్పారు. అధికారంలోకి వచ్చాక, నిధుల సమస్య ఉన్నాకూడా ప్రజలు ఇబ్బంది పడకూడదన్న సదుద్దేశంతోనే చంద్రబాబు ఏడాదిలోనే పథకాలన్నీ అమలుచేశాడన్నారు. ప్రజల దీవెనలు, దేవున అనుగ్రహంతో రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధిచెందితే, చంద్రబాబు మరిన్ని వినూత్న పథకాలు ప్రవేశపెడతారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల బాధలు..కష్టాలు తనవిగా భావించే ముఖ్యమంత్రి దొరకడం నిజంగా ప్రజల అదృష్టమన్న ప్రత్తిపాటి... చంద్రబాబు పట్టుదల, సంకల్పంతో ప్రజలకోసం పనిచేయడాన్ని జగన్.. వైసీపీనేతలు తట్టుకోలేకపోతున్నారన్నారు. ప్రతిరోజూ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ఏదో ఒక రకంగా దుష్ప్రచారం చేయకుంటే వారికి నిద్రపట్టదని, చివరకు తిన్నతిండి కూడా అరగదని ప్రత్తిపాటి ఎద్దేశాచేశారు.

**వర్షాలతో పనులకు ఆటంకం కలగకూడదు..**

సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన ప్రత్తిపాటి... నాణ్యతా ప్రమాణాల ప్రకారం చెప్పిన సమయానికి పనులు పూర్తిచేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఇటీవల రూ.1.22 కోట్లతో ప్రారంభించిన మాంసం..చేపల విక్రయ దుకాణసముదాయ నిర్మాణ పనులు పరిశీలించిన ప్రత్తిపాటి.%లల% వర్షాల వల్ల పనులకు ఆటంకం లేకుండా చూడాలని, అవసరమైతే అదనపు పనివారిని నియమించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ కార్యదర్శి మద్దుమల రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, నాయకులు తదితరులున్నారు.

## అనివేటి మండప నిర్మాణానికి మంచిరాజు 50,000 వితరణ



**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 28**

కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. గురువారం పట్టణంలోని మంచిరాజు వెంకట మురళీమోహన్ ధర్మపత్ని అపర్ణ పెద్ద కుమారుడు వంశీ కృష్ణ, ధర్మపత్ని హనుమత్ ప్రశాంతి, కుమార్తెలు దీత్య ఆర్యాహి, ధృతి ఐనితి 50,000 అమ్మవారికి కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## బిఎంఆర్ బిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కడియాల లలిత్ సాగర్



**దొనకొండ ఆగస్టు28 పెన్ పవర్**

మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన రాజ్యలక్ష్మి ఏజెన్సీస్ అధినేత బోరిగర్ల వెంకటేశ్వర్లు ఆరవల్లిపాడు గ్రామంలో బి ఎం ఆర్ బిల్లింగ్ స్టేషన్. ఇండియన్ ఆయిల్ ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత్ సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై బి.ఎం.ఆర్ ఫిల్లింగ్ స్టేషను ప్రారంభోత్సవం చేసి ఈ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ చుట్టుప్రక్కల ఎన్ని గ్రామాలు ఉన్నాయి అని అడిగి తెలుసుకుని బోరిగర్ల వెంకటేశ్వర్లుకు లలిత్ సాగర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీపీ శివ కోటేశ్వరరావు, ఒంగోలు నియోజక వర్గ పరిశీలకులు మోడీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు,మాజీ ఏఎంసి ఛైర్మన్ వెంకటయ్య, బోరిగొర్ల ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి బ్యాచ్ పై ఉక్కుపాదం మోపిన. ఎమ్మెల్యే గళ్ళా మాధవి.



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.28.**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మహిళల భద్రతను కాపాడడమే లక్ష్యంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరొకసారి తన కర్తవ్య నిబద్ధతను చాటుకున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములోని రెడ్డి కాలేజీలో గంజాయి సేవిస్తూ మహిళలు, యువతులను వేధిస్తున్న ఆకతాయిలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఉక్కుపాదం మోపారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే గళ్ళా మాధవి తక్షణమే స్పందించి, స్వయంగా రెడ్డి కాలేజీ వద్దకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అక్కడే పోలీసు ఉన్నతాధికారులను పిలిపించి మూడు మంది ఆకతాయిలను అదుపులోకి తీసుకునేలా చేసి, విద్యార్థులు, మహిళలు భయాందోళనలలో ఉండకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా నగరంలో గంజాయి వ్యసనం పెరుగుతున్న దృష్ట్యా పెట్రోలింగ్‌ను మరింతగా పెంచాలని, గంజాయి అమ్మకందారులను గుర్తించి కట్టడి చేయాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ చోటు చేసుకోకుండా సమగ్ర పర్యవేక్షణ చేయాలని పోలీసు విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రత, యువత భవిష్యత్తు నాశనం చేయబోయే గంజాయి మాఫియాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. మహిళలు, యువతులు భయపడకుండా జీవించే వాతావరణాన్ని కల్పించడం నా ప్రథమ కర్తవ్యం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టి, ఆకతాయితనానికి చెక్ పెట్టే కఠిన చర్యలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి చర్యలను స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా వినాయక చవితి వేడుకలు

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 28**

మండల కేంద్రంలోని గణేష్ నగర్ లో వినాయక చవితి వేడుకలు గణేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు మణికంఠ శర్మ కళ్యాణ మహోత్సవం ఉభయ దాతలతో గజవల్లి పెద్దబాబు పి సతీష్ .పి కోటేశ్వరరావు. చీరెళ్ళ సుబ్బారావు. ఎస్. నవీన్ .జి. మురళి. వారి దంపతులతో కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు భక్తులకు ఆలయ కమిటీ వారు ఈత ప్రసాదాలు పంపించేశారు ఈ కార్యక్రమంలో కె.వి.నాయుడు చెన్నారెడ్డి, నవీన్ రవిశంకర్ మాధవ్ లక్ష్మణ్ వెంకీ చరణ్ హరీష్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు గల్లీ కా గణేష్ యూత్‌ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు విభాగం కమిటీ మరియు తెలుగు మహిళ విభాగం కార్యవర్గాల ఎన్నిక ఏకగ్రీవం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 28:**

నాదెండ్ల :తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ నాదెండ్ల మండల స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా నాదెండ్ల మండల తెలుగు రైతు కార్యవర్గాన్ని మరియు తెలుగు మహిళ విభాగం కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నాదెండ్ల మండల తెలుగు రైతు కమిటీ అధ్యక్షులుగా యనమదల సూర్యనారాయణ , ప్రధాన కార్యదర్శిగా గోపు చిన్నపురెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. అలాగే నాదెండ్ల మండల తెలుగు మహిళా విభాగం అధ్యక్షులుగా తోట జ్యోతి ,ప్రధాన కార్యదర్శిగా అరే శిరీషా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారాయణ , నాదెండ్ల మండల సమన్వయ కమిటీ తదితరులు పాల్గొనడం జరిగింది.



## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ 2 రాజుపాలెం కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 28**

కొమరోలు మండలంలోని పలు మండల ప్రాథమిక పాఠశాలలను కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం రాజుపాలెం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మంగళవారం ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం మండలంలోని జి వెంకటాపురం లో గల మండల ప్రాథమిక ఏకోపాధ్యాయ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు ఆ సందర్భంగా పాఠశాలల్లో అమలు జరుగుతున్న విద్యా విధానం విద్యార్థులకు అందిస్తున్న బోధన నాణ్యత మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర వాటిని పరిశీలించారు ఆ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుడు మొగల్ బేగ్ కు పలు సూచనలు సలహాలు ఇచ్చారు..విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు స్వీకరించారు ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు బేగ్, సిఆర్పి రామాంజి తదితరులు పాల్గొన్నారు. కాగా రాజుపాలెం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కూరాకు వారి పల్లె లోని మండల ప్రాథమిక పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జీవి చంద్రశేఖర్ సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు ఆ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, సహోపాధ్యాయుడు కిరణ్ కుమార్, సిఆర్పి రామాంజి పాల్గొన్నారు. అనంతరం ఆయన మలికే పల్లెలలో గల మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. మలికే పల్లె మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆ కార్యక్రమంలో మలికే పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత ,సహోపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి, సి ఆర్ పి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

మండల కేంద్రమైన సిఎస్పురం పోలీస్ స్టేషన్ ను కనిగిరి డిఎస్పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ గురువారం సందర్శించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు నిమజ్జనం ప్రశాంతంగా శాంతి భద్రతలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి సూచించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు దొంగతనాలు నేరాలు జరగకుండా గట్టి నిఘా పెట్టాలని, పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు మండల కేంద్రమైన సిఎస్పురం లోని దొంగతనం జరగకుండా వ్యాపారస్తులను సీసీ కెమెరాలు ఏర్పాట్ల ఏర్పాటు చేసుకునే విధంగా వ్యాపారులకు అవగాహన కల్పించాలని తెలిపారు అనంతరం స్టేషన్ పరిధిలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్, వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వినాయక చవితి ఘనంగా నిర్వహిస్తున్న జనసేన నేత తులబందుల సురేష్...

**సీతారామపురం పెన్ పవర్-ఆగస్టు28**



సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి, గౌతమ్ నగర్, వడ్లవారిపల్లి గ్రామాలలో పలుచోట్ల నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలకు నాసేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్, ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీ రావు సలహా మేరకు అయ్యవారిపల్లి జనసేన నాయకుడు తులబందుల సురేష్ అండగా నిలిచాడు. అయ్యవారిపల్లి గ్రామంలో అన్నదానం, అయ్యవారిపల్లి మెయిన్ రోడ్డు వద్ద, వడ్ల వారి పల్లి గ్రామాలలో వినాయక బొమ్మలను, గౌతమ్ నగర్ లో జరిగే వినాయక ఉత్సవాలకు డెకరేషన్ లైటింగ్ లను ఏర్పాటు చేయించారు. అయ్యవారిపల్లి పంచాయతీ అభివృద్ధిలో భాగంగానే గత కొన్ని సంవత్సరాలుగా సొంతనిధులతో పలు, సేవా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని జనసేన నాయకుడు తులబందుల సురేష్ తెలిపారు.

## విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### మండల విద్యాశాఖ అధికారులు.



**కావలి -పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల కోసం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో నేడు పట్టణంలోని జడ్పీ బాయ్స్ హైస్కూల్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య (1), సిహెచ్. వెంకటసుబ్బయ్య (2), తెలిపారు. కావున ఈ క్యాంపునకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి 17 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని వీరిని ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షించి ఉపకరణాలకు సిఫారసు చేస్తారని తెలిపారు. వినికిడి యంత్రం, వీల్ చైర్ సిపి చైర్, రోలేటర్, ఎం ఆర్ కిట్ , బ్రైలీ కిట్, మొదలగు ఉపకరణాలు అందజేస్తారని అన్నారు. దీనికి అవసరమైన డాక్యుమెంట్స్ 3 పాస్ ఫొటోస్ ,ఆధార్ కార్డ్,సదరం సర్టిఫికెట్, యు డి ఐడి కార్డు, గుర్తింపు కార్డులను, తీసుకొని క్యాంపునకు హాజరు కావాలని అని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలిన్కో ద్వారా త్వరలో ఉపకరణాలు ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో అమెరికా నివాసి బద్రి లంకెళ్ళ



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 28 :**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్లు దర్శనానికి చిత్తూరు నివాసి అమెరికాలో స్థిరపడిన బద్రి లంకెళ్ళు కమిషనర్ - మాడిసన్ మెట్రోపాలిటన్ సీవరేజ్, డిస్ట్రిక్ట్ కమిషన్ సభ్యులు విచ్చేశారు. వారికి తెలుగుదేశం పార్టీ నేత లక్కమనేని మధుబాబు. సీనియర్ రిపోర్టర్ షేక్ రఫీ స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లు దర్శనం ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ఆశీర్వాదం ఇప్పించారు.

## కూటమి ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 28**

కూటమి ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలను ఎట్టిపరీస్థతుల్లో అలాగే స్మార్టు మీటర్లను అడ్డుకుంటామని వామపక్ష పార్టీల నేతలు స్పష్టం చేసారు. పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షులు సిపిఐ మంజునాథ,సిపిఎం ధనమ్మ అధ్యక్షత వహించారు. 2వేల సంవత్సరం ఆగస్టు 28వ తేదీన పోలీసుకాల్పుల్లో బషీర్ బాగ్ లో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లర్పిస్తూ "ప్రతిజ్ఞదినం" నిర్వహించారు. ఇందులో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గిరిధర్ గుప్తా,సీపీఐ కమిటీ సభ్యులు కోదండ రామయ్య అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అదానీ అంబానీలకు ఊడిగం చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పేదప్రజలపై భారాలను మోపడం ఆపాలన్నారు. ట్రూఅప్ ఛార్జీలను నిలిపి వేయాలని, విద్యుత్ ఛార్జీలను పెంచరాదని డిమాండ్ చేశారు. ఇందులో నాయకులు సంజయ్ హారతి,గంగప్ప, లక్ష్మయ్య,గుర్రప్ప శంకరప్ప,రమేష్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాచలం మండలంలో కాకాణి పర్యటన







**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 28**

వెంకటాచలం మండలంలో కనుపూరు, వడ్డీపాళెం, కసుమూరు గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై, పలు విషయాలు చర్చించిన మాజీ మంత్రి కాకాణి. కనుపూరు గ్రామంలో పర్యటించి, ఇటీవల గాయపడిన కనుపూరు గ్రామ సర్పంచ్ నాటకం శీనయ్యను పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. వడ్డీపాళెం గ్రామంలో ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తురకా శీనయ్య ను పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి. కసుమూరు గ్రామంలో పర్యటించి, ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హుసేన్ సతీమణి చనిపోవడంతో, హుసేన్ ఇంటికి వెళ్లి, పరామర్శించి, ధైర్యం చెప్పిన మాజీ మంత్రి కాకాణి. కసుమూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేవళ్ల రమణయ్య తల్లి ఇటీవల మరణించడంతో, వారి కుటుంబ సభ్యులను, ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ కు గురైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పాతపాటి కొండయ్యను పరామర్శించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.

## ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి గురించి ఇష్టారీతిన మాట్లాడితే తాట తీస్తాము.

### హెచ్చరించిన కావలి ముస్లిం మైనారిటీ నేతలు.



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురించి ఇష్టారీతిన మాట్లాడితే తాట తీస్తామని కావలి పట్టణ ముస్లిం మైనారిటీ నేతలు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. గురువారం కావలి పట్టణంలోని షాదీ మంజిల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనారిటీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైఎస్ఆర్‌సీపీ నాయకులపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ క్రిష్ణారెడ్డి ముస్లింలకు అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడన్నారు. ఎప్పుడైనా ముస్లిం సోదరులకు సమస్య వస్తే ముందుగా స్పందించి పరిష్కారం చూపే వ్యక్తి ఆయనే అని అన్నారు. ఇలాంటి నాయకుడిపై అబద్ధ ఆరోపణలు చేసి నెల్లూరులో కూర్చొని మాట్లాడటం అన్యాయం అని అన్నారు. నెల్లూరు వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ నాయకుడు సమీర్ ఖాన్ వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. నీకు నిజంగా ధైర్యం ఉంటే కావలి టౌన్‌కి వచ్చి మాట్లాడి చూపించాలని, కావాలంటే మేమే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ నాయకులందరినీ కూర్చోబెడతామన్నారు. అప్పుడే నీ ఆరోపణలు ఎంత అబద్ధమో బయటపడతాయని సవాలు విసిరారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిలు కావలి రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం తగదన్నారు. మా ఎమ్మెల్యే ఏ తప్పూ చేయలేదన్నారు. కావలి ప్రజలు గెలిపించిన నాయకుడిని అవమానించడం మేము సహించమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేసిన సేవలు ఒక్కటిన్నర సంవత్సరంలోనే కనిపిస్తున్నాయన్నారు. గత పది సంవత్సరాల్లో ప్రతాప్ రెడ్డి చేయని అభివృద్ధి పనులు ఆయన చేశారన్నారు. బురియల్ గ్రౌండ్ సహా ముస్లింల సమస్యల పరిష్కారంలో క్రిష్ణారెడ్డి ముందుంటారన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు కేవలం ప్రెస్ మీట్లు పెట్టి బిల్డప్ ఇచ్చే వాళ్ళే అని మైనారిటీ నేతలు విమర్శించారు. కావలిలో ముస్లింల పరిస్థితి తెలుసా? అని సమీర్ ఖాన్ ను ప్రశ్నించారు. సమాజం ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకుని మాట్లాడాలని, బయట కూర్చొని ఆరోపణలు చేయడం మానుకోమని హితవు పలికారు. ఇకపై మా ఎమ్మెల్యే గురించి ఒక్క మాట మాట్లాడినా మేము నేరుగా ఎదుర్కుంటామని, ఇది మా చివరి హెచ్చరిక" అని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ రహీం, అన్సర్, అర్షియా బేగం, ఖమర్ బాబు, ఫిరోజ్, రఫీ, రసూల్, మన్సూర్, ఆశిఫా, పర్వీన్ జానీ, అజ్మల్, అల్తాఫ్, ఎస్దాని, ఇమ్రాన్, మహబూబ్ బాషా, తదితర ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి నదిలో కుళ్ళిన మహిళ మృతదేహం స్థానికులా... స్థానికేతరులా?

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 28**



ఇటీవల కాలంలో అత్యధికంగా ఆరు బయట ప్రాంతాల్లో అనుమానాస్పద మహిళా మృతదేహాలు వెలుగులోకి వస్తున్నాయి. గురువారం పెళ్లకూరు మండలంలోని కలవకూరు గ్రామ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో గుర్తించలేని పరిస్థితిలో ఉన్న కుళ్ళిన మృతదేహన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం స్థానికులది మాత్రం కాదని సమీప గ్రామస్తులు అంటున్నారు. స్థానికేతరులు హత్య చేసి నదిలో వదిలేసారా ! అ త్యాయత్నానికి పాల్పడి, హత్య చేసి ఇసుకలో పూ డ్చారా ? అనే అనుమానాలు కూడా స్థానికుల వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో కూలీ పనుల కోసం ఆ గ్రామానికి సమీపంలో ఉన్న మేనకూరు సెజ్ పరిశ్రమలకు పొరుగు రాష్ట్రాల నుంచి అనేకులు వస్తుంటారు. కలవకూరు గ్రామానికి కాళహస్తి పట్టణం కూడా సమీపంలో ఉంది. ఆ ప్రాంతం వారు ఎవరైనా అయి ఉంటారేమో అని ఆలోచనలు వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనా మహిళ వారం రోజుల క్రితం చనిపోయి ఉంటుందని చర్చించుకుంటున్నారు ఆ మహిళ గుర్తుపట్టలేని స్థితికి చేరింది అనే కోణం ఆలోచిస్తే నీటి తడి తోపాటు ఇసుక పొరల కింద మహిళ శవం గుర్తించలేని రూపురేఖలుగా పూర్తిగా మారి ఉన్నాయి. ఏది ఏమైనా ఇటీవల అనుమానాస్పదంగా చనిపోయిన మృతదేహాలు మహిళలే కావడంతో చర్చనీయాంశం. పెళ్లకూరు ఎస్ ఐ నాగరాజు సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పీఎం నిమిత్తం 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిక తరలించి కేసు నమోదు చేసి చనిపోయిన మృతదేహంపై విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఆర్ ఎస్ ఆర్‌లో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రోగ్రాం ముగింపు




**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 28**

బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ వారి ఆధ్వర్యంలో 80 గంటల పైథాన్, వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణా శిబిరం గురువారం సాయంత్రం తో పూర్తయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో ఫినిషింగ్ స్కూల్ ఆఫ్ ఎంప్లాయబిలిటీ కార్యక్రమం కింద, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ వారి సహకారంతో 80 గంటల పైథాన్ వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందనీ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థుల టెక్నికల్ నైపుణ్యాలు మరియు పరిశ్రమకు తగిన నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యం. ఇందులో పైథాన్ ప్రోగ్రామింగ్, వెబ్ డెవలప్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌లు, డేటాబేస్ ఇంటిగ్రేషన్, రియల్ టైమ్ ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలపై శిక్షణ అందించారు. ఐ సి టి అకాడమీకి చెందిన శిక్షకురాలు శ్రీమతి నందిని తోట గారు ప్రాక్టికల్ ఆధారిత సెషన్లను నిర్వహించి, విద్యార్థులకు అనుభవపూర్వక పరిజ్ఞానం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్. రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వి. సునీల్ రెడ్డి గారు విద్యార్థులను భవిష్యత్తు నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ చేసిన కృషిని అభినందించారు. అలాగే విభిన్న విభాగాల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఈ శిక్షణ ద్వారా తమ కోడింగ్ నైపుణ్యాలు మరియు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అభిప్రాయపడ్డారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. రాజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఆర్.వి. రమణ రెడ్డి గారు ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐ సి టి అకాడమీ, %ఐఆర్పి% డాక్టర్ బి. సత్యనారాయణ రెడ్డి, మహిళా మెంటార్లు డాక్టర్ పి. బ్రుందావని, శ్రీమతి కె. లిల్లీ గ్రేస్ మేరీ మరియు పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెరిటిపాడు పరిసర ప్రాంతాలలో చెత్త వేస్తే ఒప్పుకోము చెత్త ట్రాక్టర్లను అడ్డుకున్న పెరిటిపాడు గ్రామస్తులు



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగస్టు 28**

సూళ్లూరుపేట మున్సిపాలిటీలో ప్రధాన సమస్య చెత్త నిల్వ ఉంచే స్థలం. ఆ సమస్యను పరిష్కార దిశగా పెరిటిపాడు పరిసర ప్రాంతంలో పది ఎకరాల స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, మరియు తహసిల్దార్ కు స్థలం ఇవ్వడం జరిగింది. కానీ ఆ స్థలంలో చెత్త వేసేందుకు కుదరదని పెరిటిపాడు గ్రామస్తులు చెత్త తీసుకుని వచ్చిన ట్రాక్టర్లను అడ్డుకున్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ మొత్తం సేకరించిన చెత్తను మా గ్రామం ముందు తీసుకొచ్చి వేయడం ఎంతవరకు సమంజసం అని పెరటిపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు.

## యోగ రాష్ట్ర పోటిలల్లో మరోసారి రెండు బంగారు పతకాలు సాధించిన మాస్టర్ అయిలం సుజాత








**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 28**

ఆగస్టు 21 - 24 వ తేదీ తాడేపల్లిగూడంలో 6వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ యోగసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్-2025 ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి లో యోగ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి లోని శ్రీ శివసాయి యోగ సెంటర్ మాస్టర్ అయిలం సుజాతకు రెండు బంగారు పథకాలు (ఉమెన్ సీనియర్ ఫోర్వర్డ్ బెండ్ విభాగంలో మొదటి స్థానం మరియు ట్విస్టింగ్ బాడీ విభాగంలో మొదటి స్థానం) సాధించింది. అలాగే త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యోగ మాస్టర్ అయిలం సుజాత మాట్లాడుతూ.... యోగ వల్ల మన ఆరోగ్యం ఉల్లాసంగా, ఉలాత్సాహంగా ఉంటుంది. అలాగే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.కావున ప్రతి ఒక్క యోగాను అభ్యసించాలని కోరారు. అలాగే మాస్టర్ కు విద్యార్థులు మరియు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.